

శ్రీరస్తు  శ్రీకృష్ణాయనమః





రుక్మిణీ కల్యాణము.

(నాటకము)



గ్రంథకర్త

విద్వాన్ దూసి రామమూర్తిశాస్త్రి

శ్రీ శ్రీ శ్రీ విజయనగర మహారాజావారి

సంస్కృత కళాశాలాంధ్రపండితుఁడు

మొదటికూర్పు 500 ప్రతులు


మహాకాళీ ముద్రాలయమున

ముద్రితము.

విజయనగరము.

1926.

 [వెల 8 అణాలు


రుక్మిణీ కల్యాణము
(నాటకము)
ముద్రితము.
1920

ఈ నాటకమునందలి ప్రధాన పాత్రలు.

పురుషులు

1 శ్రీకృష్ణుడు.

2 బలరాముడు.

3 శిశుపాలుడు.

4 భీష్మకుడు

5 రుక్మి.

6 కుశలబుద్ధి.

7 కుశలి.

8 చంద్రశేఖరుడు.

9 సుదర్శనుడు.

10 శీఘ్రగామి.

స్త్రీలు.

1 రుక్మిణి.

2 సతి.

3 అరవింద.

4 కల్యాణి.

5 పార్వతి.

విజ్ఞప్తి.

విద్వద్వరులారా! భాషాభిమానులారా! తొలుదొల్త సర్వేశ్వర కల్యాణ గుణప్రతిపాదకంబగు నాటకకృతి నొసఁగిన నా కవిత యుత్తరోత్తరాభివృద్ధి గాంచునను నమ్మకమున శ్రీకృష్ణాహ్వయ సర్వేశశుభగుణ ప్రకాశకంబగు నీచిన్ని నాటకమును రచింప దొరకొంటిని. ప్రథమకృతి యగుటంజేసి సుజనులిందలి ప్రమాద పతితములగు విరసములఁ గైకొనక గుణములనే పరిగ్రహించి యానందింపఁ బ్రార్థించుచున్నవాఁడను! ఇందలి కథాభాగము సుప్రసిద్ధమౌట వేఱుగా నిరూపింపలేను.

వివిధవ్యయములను దామే భరించి యీనాటకమును స్వీయమహాకాళీ ముద్రణాలయమున ముద్రింపించియుఁ బునర్ముద్రణాదిసర్వాధికారమును నాకే యొసంగి యపారదయను నమితగౌరవమును నాయెడల నగపఱచుచు స్వావ్యాజభాషాభిమానమును జూపిన బ్రహ్మశ్రీ హ్రీంకారానంద ఉప్పాడ సుబ్రహ్మణ్య సూర్యప్రకాశరావు గారికిని ద్వగలో సహాయ్యత్రింపించి యమితసహాయమొనర్చినవారి తమ్ములు సుబ్రహ్మణ్య శర్మ గారికిని నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఈ రక్షిత సత్యమోఘ దయాపాత్రులై యాచంద్రతారార్కముగా నభివృద్ధి నొందుచు నిస్తులకాలము వారు స్వావ్యాజభాషాభిమానమును వెల్లడింతురుగాతమని దేవుని బ్రార్థించుచున్నవాఁడను.


విజయనగరము
తే 2-1-1926

ఇట్లు విబుధవిధేయుఁడు
విద్వాన్ దూసి రామమూర్తిశాస్త్రి,
శ్రీ శ్రీ శ్రీ విజయనగర మహారాజావారి
సంస్కృతకళాశాలాంధ్ర పండితుఁడు

శ్రీ ర స్తు.

తే॥ గీ॥ ఘనమహావనమంచు న • మ్మనమునందు
నెంచ కధికధనంబు వె • చ్చించి స్వీయ
ముద్రణాలయమందు సు • ముద్రితమగు
సుకృతులను రమ్యసుమరాజిఁ • బ్రకృతిమాతృ
కాంధ్రభాషామతల్లిక • నధికభక్తిఁ
బూజసేయుచునుండు ను • ప్పాడివంశ
తిలకు సూర్యప్రకాశరా • యలనఖిలసు
ఖము లొసంగుచుఁ బ్రోవుతఁ • గౌరికరుణ॥

ఇట్లు గ్రంథకర్త,
విద్వాన్ దూసి రామమూర్తిశాస్త్రి



శ్రీ మహాగణాధిపతయే నమః

రుక్మిణీ కల్యాణము.

ప్రథమాంకము.

శా॥ శ్రీకల్యాణకరుండు భక్తవరదుం డింద్రాదిసంస్తుత్యుడున్
లోకప్రాభవుఁ డవ్యయుండు నిగమ స్తోమాభివేద్యుండునున్
లోకారాధ్యుఁ డుమాపతీశ్వరుఁడు సంశ్లోకుండునౌ రుక్మిణీ
శ్రీకాంతాకృష్ణుం ప్రతిన్ మముసుఖశ్రీలన్ బ్రసాదించు మనీ॥

[భీష్మక భూపాలుఁడు, ఆతని భార్య.]

భీష్మ:— సతి [redacted] బరిస హస్తినొందించి సఫలమనోరథులమైతిమి. శ్రీకృష్ణాది రాజచక్రమంతయు సహ్రాంతమైపోయినది. ఇంక మన జన్మమునకు కృతార్థమే కొంతయున్నది మన ముద్దుపట్టికను యోగ్యవరునికి సమర్పించిన నాకింక ఆలంతియుండేరదు.

సతి:— నాథా! ప్రాయమువచ్చిన పడఁతి కనవయావనవతికి సమకూర్పకుండుట సమయమని శాస్త్రములందు. మఱియుఁ గన్య నెవరికైన నొసఁగవలెన నీయకతప్ప నిగా! కన్ను చెడవసుబాలించి యువ్వాహమునమ్మకుము.

భీష్మ:— సతీ! సురూపసుగుణ బలశౌర్యసంపన్నుని సుక్షత్రియ వంశజాతుని నొకరాజకుమారు నాలోచించి చెప్పుము. వాని కిచ్చి కల్యాణము చేయుదము.

సతి:— మహాప్రభో! నేనంతగాఁ దెలిసినదానఁగాను. కాని మన

లో మనమాలోచించి మునుకనచ్చిన వరునికిచ్చుటకన [illegible] న్నాశయమునననుసరించి కార్యక్రమమాలోచించుట [illegible] మని తోచెనిది.

భీష్మ:— ఏమంటివి.

సతి:— మహారాజా! బాల్యప్రాయమున భవదంతికమున [illegible] భగవానుని సుగుణములు లేక హింసులకు [illegible] చెప్ప [illegible] వృగ విన్నదిమొదలు రుక్మిణి యాతనిసే వరింప [illegible] చున్నదని తెలియవచ్చుచున్నది. మా [illegible] యజ్ఞపురుషు శ్రీకృష్ణుని గన్నులారం గాంచనది [illegible] నినే భర్తగా బొందగోరుచు [illegible].

భీష్మ:— సతీ! కృష్ణునకిచ్చుటకు రుక్మి[illegible] [illegible] యమున వానియభిప్రాయమును గూడ దెలిసికొనవలసియుం డును గాన వానినాహ్వానింతము.

సతి:— చిత్తము.

భీష్మ:— దౌవారికా!

దౌ:— చిత్తము మహాప్రభో!

భీష్మ:— యువరాజుం దోడ్కొనిర

దౌ:— చిత్తము (నిష్క్రమించును.)

భీష్మ:— సతి! రుక్మి కృష్ణునిమాటయనిన నలుగును. [illegible] ర్థమున మనతోనెక్కెకు [illegible]. నిజము.

సతి:— తలిదండ్రుల [illegible] [illegible] [illegible] ముల [illegible] [illegible] వివాహం [illegible]. [illegible] లోనే వివాహమాచరించి [illegible] గాక యుండినదేమాయు [illegible]!

భీష్మ:— అదిగో యువరాజు వచ్చుచున్నవాడు

రుక్మి:— (వినసి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

న్న[illegible]. డి. అంతయు విచారింపక [illegible]యసాధ్యకార్యమెద్దియై [illegible]నో నా[illegible]నతిచ్చిన నొకనిమేషములో నద్దానిని నెఱ [illegible] [illegible]మోఘాశీర్వచనముల నొసఁగుటకై సంసిద్ధుఁడనై [illegible].

[illegible] నేవ్రుడు [illegible] దండించినగు నాటవి [illegible] కల్యాణి [illegible] యుద్వాహ [illegible]గ్యయగుట [illegible] నావశమున నిల్చున్నవాఁడను. [illegible] [illegible] [illegible] నెఱుంగఁడలంచి నేనును [illegible] య నిన్నారావించితిని.

[illegible] — [illegible]! [illegible] యంశమునకంత చింతింపఁబనిలేదు. [illegible] బాహుబల సంపన్నుండును వైరివారణకేసరియు [illegible] [illegible] మా [illegible] చేవరాజ్యలక్ష్మి సమాలింగి[illegible] [illegible] యవ[illegible]జుఁడును సుందరుఁడును నగు [illegible] [illegible] నిరవవస నా[illegible]చింపనేల!

[illegible] [illegible]!

[illegible] — [illegible] యుద్వాహకార్యక్రమ మా[illegible] [illegible] మనవి చేసితిని.

[illegible] — [illegible]వారికా!

[illegible]: — చిత్తము.

[illegible] — [illegible]

[illegible]: — చిత్తము ([illegible])

రు: — [illegible] తెంచి [illegible] [illegible] ([illegible] యగుదు.)

[illegible] — [illegible]! [illegible] [illegible] నాకనుంగు[illegible] [illegible] [illegible] [illegible] మేమి?

[illegible]: — [illegible]! [illegible] చే [illegible] [illegible] [illegible]ంపఁబోయితిని.

భీ:— ఉపవాసాదివిషయములందు మహోత్సుల నీవు బహుకాలమునుండి యత్నించుచుంటివని వినియుంటిని. బాల్యమున నీకిట్టివి స్నానవ్రతములఁ జేయుచు నియమములతోనుపల్లిఁ గృశింపఁజేయఁ బనియేమి? రాజపుత్రి ప్రవర్తనకు సులభింపరాని యర్థమెద్ది?

రు:— తండ్రీ! ఎంతవారికైనను భగవదనుగ్రహము వాంఛింపక గసదే. అయ్యది లేకున్న సర్వము విఫలము. సర్వమును శూన్యము. మఱియు సుమాంగల్యమును సంపాదింప సర్వమంగళానుగ్రహ మావశ్యకమని యార్యులనవిందు.

భీ:— తల్లీ! సకలసామంతరాజ సమభ్యర్చిత పాదపద్మునకు బలశౌర్యనిర్జితరాజలోకునకుఁ జేదిరాజ్యభర్తకు నిన్నిచ్చుటకాలోచించియు నీయాశయము నెఱుంగక నిశ్చయింపరాదని మీయమ్మయనుటచే నిన్ను భావించితిని.

రు:— (సంకుచితముఖియై యధోముఖియై తల్లివైపుఁ జూచును.)

సతి:— నాథా! కుమారా! క్షత్రియకన్యలు స్వయంవరలబ్ధవరునిఁ గాని స్వయముగాఁ దాము ప్రేమించిన వానిగాని వరించుట యాచారమైయున్నది. కాని జననీజనకులకు నన్నదమ్ములకు నచ్చినవరుని వరించునాచారములేదు. కాన క్షత్రియాచారమును ననుసరించుట లెస్స.

రుక్మి:— కన్య వరింపరానివరుని వరించినను నామెను వానికిచ్చి యుద్వాహము చేయవలసినదేనా?

సతి:— పుత్రా! ఉత్తమక్షత్రియకులజాత యెన్నడైన వరింపరానివాని ని భర్తగాఁ బొందఁగోరునే?

రుక్మి:— జననీ! మీయాశయములు వేరుగానున్నను నేను [illegible] గా పలుకుచున్నాను

సతి:— పుత్రా!

ఉ॥ రాజకుమారి కాముకులు ♦ రాగమునందము యంత్రెఁ దాము రా
రాజులలోనసిష్టుఁడు ♦ దుర్వ యుపంగ తేజస్వీచ్ఛగా

రాజసుతుల పరీసుతయగు ♦ రామునదియ ధర్మమేగదా!
జనుపూర! కావున థ ♦ గాపత లందగఁ బిల్వఁబంపుమా॥

రుక్మి:— న్వయంవరమునకైన నింతకంటె నధికుండగు రాకుమారుఁ డెవ్వఁడు లభించును.

సఖి:— భగవంతుండగు యాదవసింహుఁడు లేఁడే?

రుక్మి:— ఆతనికిచ్చుటెన్నఁడును బొసఁగదు.

చ॥ అసితశమునాలమునందలున ♦ హావనితోగనఁ దొంగయైనదా
కసికరమైన లేకదధి ♦ ఖండము లందిని పాలఁదాగివిరూ
వనితలఁగూడి జారుఁడయి ♦ వస్త్రములు గొల్లల యిండ్లనాతఁడా
వనితకుయోగ్యభర్త?సరి ♦ వారలు నవ్వరె చాలుచాలిఁకన్॥

చ॥ కులమునఁ బెద్దయంచుమది ♦ గోరితిరో పలుబాపనాతిక్రియా
దుల శిశుపాలుతోడఁ దుల ♦ తూఁగెడు మేటియటంచు నెంచిరో
తలఁచితిరో మహీభరముఁ ♦ దాల్చిన రాజసుతంసుఁడంచునో
చెలియల! తల్లి! క్షత్రివర ♦ చిహ్నముఁగాతని యందునున్నవే॥

తే। గీ। [redacted] రాజ్యశ్రీ సేవ్య ♦ మానుఁడైన
యఖిలసామంతరాజ స ♦ హాయుఁడైన
యట్టి శిశుపాలునకు మాన ♦ పట్టికట
క్రొత్త శిశుపాలునకుఁ గట్టఁ ♦ బ్రీవయు లేదే॥

(అని దిగ్గున లేచి పోవను ద్యుక్తుఁడగును.)

భీ:— (వానినాపి) కుమారా! క్షత్రియ చిహ్నములు శిశుపాలునియందున్నవనుట నిజమే కాని యాతనిదుష్ట ప్రవర్తనముబట్టి యాలోచింపఁ గృష్ణునివలన నాతనికి నాశముగల్గునని నిశ్చయింపఁ దీరదు. కన్యలారఁ జూచు మిట్టి వానికెట్లు కన్యనిచ్చుట కంగీకరింపను. కాన నీయమ్మ చెప్పినదాని కంగీకరింపుము.

రుక్మి:— జనకా! గోవులఁగాచువాఁడౌనని కేలనేరమెంచెదరు [illegible] యెవ్వది శ్రీకృష్ణునిమాయగాని యశక్తిగాని శక్యముగాదు.

భీ:— కుమారా! అట్లనకుము. తెలంచినఁ ద్రిభువనములనైన [illegible] పెట్టిన శ్రీకృష్ణుఁడు జయింపఁగలఁడు. అతనిలీలలు [illegible] నేరికిఁదరముగాదు.


రుక్మి:— వెఱ్ఱిజనులాతని భగవంతుండని పొగడినమాత్రమున మీరును నట్లాడుచున్నారు. శిశుపాలు నాతఁడేలు [illegible] తుఁజాలఁడు నక్కయెక్కడ? దేవలోకమున కెగురు కొక్కెరెక్కడ? నామాటనునమ్మి శిశుపాలునకిచ్చి యుద్వాహము [illegible]? దీనముఁ బుత్త్రపౌత్త్రాభివృద్ధికలుగునని ముమ్మాటికి నమ్ముఁడు. (అని సెలవుగైకొనిపోవును.)

భీ:— సతీ! పుత్రి! భగవంతుండగు శ్రీకృష్ణునకుఁ గన్యనిచ్చి [illegible] నదృష్టము మనకులేదు. భావిరాజైన రుక్మిమాటయనఁగ [illegible] యనుచితము శిశుపాలునియందు [illegible] మ్ములు సమగ్రముగానున్నవి. మఱియు నితని [illegible] కన్య [illegible] కీయవలసినదని మంత్రులమూలమున నాతఁడు [illegible] నుమును వెలియఁజేసియున్నాఁడు. అతనికోర్కె [illegible] కంగీకరింపకున్న సంభవించు నాతఁడే దుర్వ్యవసాయము [illegible]! భవిష్యదాగ్రహమువలన రుక్మిణి కెట్టి [illegible] సంప్రాప్తించునో. ఈయంశముల నాలోచింపఁ గలహింపక శిశుపాలునకిచ్చుట కంగీకరించుట మంచిదని తోఁచెడిని. [illegible] పురోహితుని బిలిచి యిట్టి [illegible] వివాహము [illegible] రించెదము.

(ఏమనుటకు నోరాడక తల్లియు రుక్మిణియు సెలవుగైకొని పోవుదురు.)

ప్రథమాంకము సమాప్తము





ద్వితీయాంకము

రుక్మిణీ కల్యాణము.

[1 అరవింద 2 కళ్యాణి]

: — [illegible] చెలిజాడ చూడనోళ తిరుగానున్నదిసుమా!

స: — నా కేమియును దెలియదుసుమా:

రు: — నీవు [illegible]బుద్ధివి.

స: — నిజమే! నాకు [illegible] కట్టుట తెలియదు.

రు: — [illegible] సద్వారవనవిహారి పంథర్వమునందలి మన[illegible]

[illegible] దెబ్బ్రగొమ్ము.

స: — ఓ సఖీ! నాకేమియు తెలియదు

రు: — ఆకోకిలా కూజితముల చదరిపడుట యానంద[illegible]రము

[illegible] సుగంధవాయుస్పర్శమున [illegible]

[illegible] కృష్ణ కృష్ణాయని నోళ్లా [illegible] నొలగుట [illegible]

[illegible] నేమి తెలియుచున్నది?

స: — [illegible] ప్పినదికదా! ఇంపుమింతయగుచున్నది

రు: — సఖీ! కృష్ణ కృష్ణ నామమననము అగ్ని మొనవని నా తాపదగ్ధము

[illegible]

[illegible] సమకూర్ప సర్వేశ్వరుడు సంకల్పించుగాక.

[illegible] ముఖమునుండియు నామ యమృతపుంగ్రొన్నె [illegible]

[illegible] యున్నదని యాబాలగోపాల మెఱుంగుదురు!

ఇంపు[illegible] మరియు జన్మమున కృష్ణసందర్శనము

[illegible] నామ [illegible].

అ:— సఖీ! వింటివా మాటి రీయొక వింత.

క:— అంతకంటెఁ దగిన వింతేమి?

అ:— మనసఖిమనోరథము వ్యర్థమయ్యెనఁట.

క:— ఆమెకోర్కె యెట్లు విఫలమగును.

అ:— రుక్మి కృష్ణునకిచ్చుట కెంతమాత్రము సమ్మతింప లేదఁట.

క:— అయ్యో! రుక్మి కేమట్టి దుర్బుద్ధి పుట్టినది. జననీజనకు లూరక యుందురే

అ:— ఊరకాక యేమిచేయఁగలరు. ప్రధానపట్టి పెద్దకొమరుమాట వినకుందురెట్లు?

క:— అయిన రుక్మిణి నెవని కిచ్చుట కాతఁడంగీకరించును,

అ:— మరియెవనికి! శిశుపాలునకు.

క:— ఆయుక్తాయుక్త విలేకశూన్యునకా?

అ:— ఏమట్లంటివి. ఐశ్వర్యమునసేమి వయసునసేమి శిశుపాలుఁడు రుక్మిణికిఁ దగినవరుఁడు కాఁజాలఁడే

క:— దుష్టులతో సహవాసము దురాలోచన. భగవద్ద్వేషము, నిర్దయ, మున్నగు దుర్గుణములు కాటపట్టని శిశుపాలునాస్యము నిందింపు ముండ వింగు. కాని నాతఁడీమె కెన్నడును భర్తగాఁ జాలఁడు కావుననే రుక్మిణి మాటడనిన నులికిపడును

అ:— రుక్మిణి యిప్పుడేమి చేయును? ఇంక శిశుపాలునే పరిగ్రహించునా?

క:— సఖీ! నిజమే కాని సఖురాలికొరకు యిక్కట్టు వచ్చినపుడు దద్దానిని దీర్చ మనము యత్నించుట ధర్మముగాని యూరకుండుట న్యాయము సుమా!

అ:— మనమేమి చేయఁగలము?

క:— ఉషాసఖి చిత్రలేఖ యేమి చేసినది? చెలియనామెయే!

అ:— కడకేమైనదో యాలోచింపుము.

క:— ఏమైనది. ఉషానిరుద్ధులు జంపతులై రాలేదా?

అ:— మనకట్టి మంత్రశక్తి నెవ్వఁడు ప్రసాదించియుండరే?

క:— మంత్రిశక్తి నీఁ బ్రసాదింపకున్నను బుద్ధిబలమును బ్రసాదించి యున్నాఁడు. బుద్ధిబలముచే సాధింపరాని కార్యము లేదు. కాన మన బుద్ధిబలముచే నా మనస్తాపమునుండి తొలఁగింతము.

అ:— అయిన నీవే యుపాయమాలోచింపుము. మనపై నేమియు రాకుండ నుండవలెనుజుమా!

క:— ఆలోచించియేయుంటిని. మనసఖ గురుఁడు సుదర్శనుఁడే యీకార్యమును సాధింప సమర్థుఁడు. ఆతనిం బ్రార్థింతము.

అ:— ఆతఁడేమిచేయఁగలఁడు?

క:— కృష్ణునితో నీయంశమును విన్నవించియాతనిందోడితెచ్చును.

అ;— పోనిమ్ము. మన కెందులకా చిక్కులలోఁబడుట. శ్రీకృష్ణుం డింతమాత్రమున వచ్చునో రాఁడో? వీఁడేమగునో!

క:— ఆర్తరక్షణ బిరుదాంకితుండు శ్రీకృష్ణుండొక యబలననాథను శరణుచొచ్చినదానినిసంరక్షింపకూరకొనఁడనిముమ్మాటికి నమ్ముము.

అ:— శ్రీకృష్ణుఁడు మాత్రము శిశుపాలాదుల భీమబలుల జయించి రుక్మిణిని బరిగ్రహింపఁగలఁడే?

క:— ఏమీ వెఱ్ఱి! ఆతని కియ్యది యొక యసాధ్యకార్యమా?

అ:— సరే (దృష్టిని బ్రసరింపఁజేసి) ఆడఁబోయిన తీర్థమెదురగునట్లు దిగో సుదర్శనుండే యిటకే తెంచుచున్నవాఁడు. విన్నవింప వలసిన యంశముల విన్నవింపుము.

క:— నీవు తటస్థవైయుండెదవా?

అ:— లేదు. నేను సహాయము పట్టెదను.

(సుదర్శను ప్రవేశము)

క:అ:— ఆర్యా! వందనము.

సు:— (చింతితో) కల్యాణ సమృద్ధిరస్తు (అని దీవించి) మీ రేపని యేమి యాలోచించుచున్నారు?

క:— మహీసురవరా! మా వలనఁ గాదగిన యొక కార్యముం డుటంజేసి మీ రాక కెదురుచూచుచున్నారము.

సు:— మీ కార్యము నెరవేర్చుటకుఁ గాని మీ మాటలను వినుటకుఁ గాని నాకవకాశము లేదు.

అ:— అయ్యా! స్వార్థము గాదు. మేము పరోపకారార్థ మేమియు వేఁడుకొనుచున్నారము.

సు:— పరోపకారమైనఁ దప్పక చేసెదను.

క:— ఆర్యా మహారాజ దారిక నేఁడస్వస్థ యైయున్నది. నేఁడట కుఁబోనవసరము లేదు. కాని మావిన్నవించు విన్నపము సావధానబుద్ధితో నాలింపుఁడు.

సు:— మహారాజదారికకుఁ గలిగిన యస్వాస్థ్య మేమి?

క:— ఆర్యా! మీకుఁ బ్రియపుత్రీ సమానయగు రుక్మిణీకి కయాపదరానున్నది దాననామె యస్వస్థయయ్యెను.

సు:— (సంభ్రమముతో) రాజపుత్రికకా! ఆపదా! రానున్నదా!

క:— ఆజన్మాంతము ననుభవింపవలసిన యాపదయే రానున్నది.

సు:— రాజపుత్రియగు రుక్మిణి యేడ? ఆపదయేడ?

క:— గురుసత్తమా మీతోఁ బరిహాసమాడుదుమే?

సు:— ఎట్టి యాపదయో విశదముగా నుడువకున్న నేనమ్మఁజాలను.

క:— అసత్యమును నేఁబలుకలేను సావధానచిత్తులై యాకర్ణింపుఁడు. రుక్మి రుక్మిణి శిశుపాలునకీయ నిశ్చయించినవాఁడు. రుక్మిణి బాల్యమునుండియు గోపాలకృష్ణు నేవరింపఁ దలంచియున్నది. ఆశ్రీకృష్ణుఁడు భర్తగా లభింపకున్న నాతినోగోత్రిపోషడ ప్రాణములు విడువ నూహించుచున్నదని తెలియవచ్చుచున్నది. సింహపు చే విరావంచివారలతో వానవిచేయుఁజాలక లోలోపలఁ

గుంపుచున్నది. కావున నార్తత్రాణపరాయణుండగు చక్రి కీవర్తమానము సాకల్యముగా నెఱింగించి యాతనిం దోడితేవలసియున్నది. ఆర్యా! ఈ కార్యభారము మీపై మోపితిమి? శ్రమయని తలంపక కార్యమును నెరవేర్చి పుణ్యమును గట్టుకొనుడు.

సు:— విదర్భ యెక్కడ? ద్వారక యెక్కడ? ముసలిబ్రాహ్మణుండనగు నేనెక్కడ? పోవుటెక్కడ?

అ:— ఎట్లో యోపిక పడక తీరదు. కృష్ణుఁడు సంతసించి మిమ్ముఁ గుచేలునివలె భాగ్యవంతుని జేయును. రాజపుత్రిక మీకగ్రహారములనిచ్చును. పొండు.

సు:— సరే! దానికేమి. ఈ సుమూలమున శ్రీకృష్ణు దర్శనము చేసి ధూతాఘుఁడనయ్యెదను. మఱియు నమోఘ రాజదారికానుగ్రహమునకుఁ గూడ బాత్రమనయ్యెదను.

క:— ఎట్లాతని చిత్తము కరుగు నెట్లాతఁడామెను భార్యగాఁ బరిగ్రహించు నట్లు నటించి శీఘ్రము శ్రీకృష్ణసహితులరై రండు. మార్గమున మీకు శుభమగుఁగాక!

సు:— ఇపుడేపోయి మహీపాలునొక వారము సెలవడిగెదను.

క— ఆ భూకాంతునితో నీయేకాంతమును జెప్పకుఁడీ!

సు:— శుభమస్తు. (అని పోవుటకు సన్నద్ధుఁడగును.)

క:— సరే! ఆర్యా! మా సఖి యేమైన నాత్మ విచ్ఛవించుకొనునేమో? కావున మేమా మొగడకేఁగి మీకు వార్త నంపుకొనియెదము. అంతఃపురమున మీరు కన్యాంతఃపురమున కభిముఖముగానున్న చంద్రకాంత వేదికపైని విశ్రమింపుఁడు.

సు:— ముసలివాఁడను. మెల్లగా నడిచిపోవలెను. లగ్నదినమాసన్నమైయున్నది. కార్యము సఫలము కాకున్న మీరును నామెయును నన్ను నిందింతురు. వేగమే వార్త నంపుఁడు.

(అనిసుకర్మునుండుపోయి కన్యాంతఃపురమున కళిమాఖముగా నున్న వేదిక యలంకరించును. సఖులు నిష్క్రమింతురు.)

రుక్మిణీవాసగృహము.

[సఖీ ప్రవేశము.]

(రుక్మిణి కృష్ణపటము చేఁబూని విచారించుచుండఁ జాటునుండి సఖులు వినుచుందురు.)

రు:— (పటమునుజూచుచు) భక్తవత్సలా! ఆశ్రితావనపారీణా! ఆర్తత్రాణపరాయణా! శ్రీకృష్ణా! నిను భర్తగాఁబడయు భాగ్యమీ పడతికబ్బునే?

సీ॥ కేరాజుఁబోలునీ ♦ రారాజుమోమునే
నెన్నడుగనుదానఁ ♦ గన్నులార!
ఈలలితాకారు ♦ లీలాజితానంగు
నెన్నడుగనుగొందు ♦ సన్నుతాంగు!
సరసిజనాభుని ♦ చరణసరోజముల్
సేవింపనెన్నడు ♦ శివముగాంతు!
మురళీధరునిగాన ♦ సరణినెన్నడువిని
కర్ణపేయముగాగ ♦ నిర్ణయింతు!

తే॥ గీ॥ పుండరీకాక్షునినయాన ♦ పుండరీక।
ధవళకాంతులకెన్నడు ♦ స్థానమాదు।
దవునిగానెన్నడీ రమా ♦ ధవునిబొంది।
వంతయి సుమంతయునుమాని ♦ సంతసింతు॥

(చెలికత్తెలు సమీపించి) సఖి! వెఱ్ఱిదానివలె నీలోనీవె మాటలాడుకొను మంటి నేమి? నీవుప డియున్నా వేమి?

రు:— మీరు వాడియున్నట్లుగ పలుచున్నారుగాని నాకట్టి కారణము సంభవింపలేదు.

అ:— ఊరూ మహేశ్వర్యాదులఁ బోయినవాటనుండియు మాతో మాటలాడకమానితివి ఇట్టిసమయమునందైన మమ్ముఁ బిల్వఁబంపి మాతో ముచ్చటింపరాదే!

రు:— మిమ్ముఁబిల్వఁబంపుద మనుకొనుచుండ మీరే వచ్చినారు.

అ:— సఖీ! ఆపద్యము నింకొకసారి పఠింపుము.

రు:— ఏపద్యము?

అ:— భగవన్నామాంకితమగు నాపద్యము.

క:— పోనిమ్మా చిత్రపటమందేమికలదో చూపెదవా?

రు:— మీకుఁబ్రసక్తిలేని యంశముల వినాడుగరాదు.

అ:— పోనిమ్ము! ప్రసక్తికల్గినపుడే మేమడిగెదము. నీవును జెప్ప వచ్చును!

క:— సఖీ! నీకంతకోపము వచ్చునని నాకుఁదెలియదు. అట్లయిన నేనడుగకుందును.

అ:— కల్యాణీ! ఆమె చెప్పదు. నేఁజెప్పెదను వినుము. అందు రామా మనోహరుని మనోహరవిగ్రహము కలదు.

క:— (ఆశ్చర్యముతో) ఆ! రామా మనోహరుని మనోహరవిగ్రహమా

అ:— ఆ! కాదే, రుక్మిణీ మనోహరుని మనోహర విగ్రహము.

రు. — పరిహాసము లాడవచ్చునే!

అ:— చెలీ! పరిహాసమెన్నడైన నిను మేమాడితిమే? ప్రథమమున నీవు పఠించినపద్యమును బట్టి మేమట్లూహించితిమి.

రు: — సఖులారా! ఇందు శ్రీకృష్ణభగవానుని సుందరవిగ్రహము చిత్రింపఁబడియున్నది. కన్నులకలదేని చూడుఁడు. (అని పటమును వారికిచ్చును.)

అ: — ఈజగన్మోహనరూపవతి మనరుక్మిణికిం దగిన వరుల గనులఁజూమనే!

స: — సౌందర్యరాశియగు నిమ్మహాత్ముని భర్తగాఁ బొందినదేవతే గర్వింపకుండును.

అ: — సఖీ! మాధవీ! అతిలోకమనోహరము శ్రీకృష్ణునిదర్శనము.

మ॥ కలికీ కంటివె పూర్ణచంద్రవదనుం • గంజాక్షు నీలాలకున్,
జలదశ్యాముని బింఛధారినవభూ • షాశోభితాంగుం గటి,
విలసత్స్వర్ణ పటున్ గిరీంద్రగతిగో • పీహృద్యసంచారునీ
లలితాకారుని గోరదెవ్వతె మహా • లక్ష్మీయుతున్ భర్తగాన్॥

ఎవ్వతెయననేల!

లలితాకారుని గోరు రుక్మిణి మహా • లక్ష్మీయుతున్ భర్తగాన్॥

రు: — మీమనోరథములనాపై నారోపించుచున్నారా?

అ: — ఎవరికట్టికోర్కెగలదో తెలియుచునేయున్నది.

రు: — సఖి! నేనుమీకుఁబరిహాసపాత్రినే!

అ: — చెలీ! నీముందువ తిలకింప నన్యాధీన మానసవైనట్లు మాకుఁ దోఁచుచున్నది.

రు: — నేనన్యాధీనమానసను గాను. వీరాకేయగుచున్నారు.

అ: — లేకున్న విరహచిహ్నములు నీయందుఁ జూపట్టనేల?

రు: — ఏమో! నాకేమియుఁ దెలియదు.

క: — సఖి! సఖులతోఁ జెప్పరానిసంగతులుండునే!

రు: — పెదవిదాటిన పృథివిదాటునందురు. ఈమాత్రమునకే నేలా కోళము చేయుచున్నారు విశేషమేమైననున్న వీథిఁబెట్టకుందురే!

క:— ఆటలనాడుచుఁ బాటఁబాడుచు సహోదరివలెమాతో సం చరించుచుంటివిగాదె! ఫాల్గునమాసమున నక్కట్లు పర్వతిథులందు కౌద్వా రము వచ్చినపుడు మావలెనీకొఱకులుమేలు కూర్చువారు కాఁ జాలరు. కావున నీవిన్నదనమునకుఁ గారణమును వివరింపుము.

రు:— సఖీ! మీకుఁ దెలియని యంశములుండునే! నాచే వచింప మీరట్లడుగుచున్నారు.

అ:—ఓసీ! కమలా! పలువిధముల నడిగిన నామె మనకుఁ జెప్పకున్నది పోనిమ్ము. నేఁజెప్పెదను రమ్ము. ఈమె శ్రీకృష్ణుని వరింప నుత్సు కయైయున్నది. తండ్రియు నన్నయు శిశుపాలునకీయఁ దలంచి యున్నవారు. ఆకారణమున భగ్నమనోరథయై యుపాయాంతరము గానక చింతించుచున్నది.

రు:— కోపమేల! మీకుఁ దెలియరాని యంశములుండవని నేనున్నే చెప్పితిని గదా!

క:— సఖీ! సుధామధురములగు నీమాటలు వినఁగోరి మేమడిగితిమి కాని మాకీయంశములు తెలియకగాదు. కాన క్షమింపుము. సర్వదా సర్వదా నీమనోరథము సమకూర్పమేము చేసంసిద్ధులమైయు న్నవారము. నీయభీష్ట మెయ్యదియో యాసత్యము ఆలోచిం చుసఖీ సిద్ధి నందఁజాలవు

రు:— (లజ్జావనతముఖియై సఖులచేతులఁ జేయివేసి) సఖీ! దాఁప నేల? మీకంటె నాకింకెవ్వరుగలరు?

రు:— నాఁడా శ్రీకృష్ణుని సద్గుణంబుల మహిమలు గీర్తింపఁద ద్వారకవింటినో యేనా మహామహుని రూపలావణ్యంబు లనువుగా నుపవాసపూజాగాఁ బ్రత్యక్షముగ దర్శనము నగఁటినో యేన చేయాతని సొమ్మైతిని. కల్యాణీ! ననుపీఠిఁ బెట్టకుమీ!

క:— మనసులోఁ బొలుపారెనా గాఢమెన్నటికైన సఫలమగునే? సింహాముతోను మృగశాబమని గర్వించి యాహారము వెదకి

పక్షులు మృగములందు మోనము నొందఁ దమంతఁ దాను వచ్చి యుండునే?

రు:— ఏమి చేయవలెనో యెఱుంగకున్నదానను. మీరే భారము మోపితిని యింక నుపాయ మాలోచింపుఁడు.

ష:— కృష్ణునకీ వార్త వినిపింపఁ జతురమతియగు నొకనిఁ బంపినవా రహస్యముగా యుండఁడగు నాతఁడు తప్పక విచ్చేసి నిను సంరక్షించును. మఱియు జన్మమున నినుఁ జూచెనుగాన నాతండును నిన్నె యనుకరించుచుండక మానఁడు. వార్తాహారులకు వాసుదేవదర్శన మెట్లు లభించును?

ష:— భూసురుండుగాని యీకార్యమును సాధింపఁజాలఁడు

రు:— నిజము. మహీసురులు మహీపతుల యంతఃపురమున కైనఁ బోఁగలరు. వారికడ్డము చెప్పువారు లేరు. వారు సర్వత్రగాములు. విద్యాధికులగుటచే గార్యమెట్టిదైనను సఫలము చేయుటకు నేర్పుమెయి యత్నింతురు. కావున నట్టి భూలేఖుని మీరే యాలోచింపుఁడు.

ష:— సుదర్శనుండే యీకార్యమును సాధింపసమర్థుండని తోఁచెడిని.

రు:— అతఁడేమనునో? అతనితో నీకోర్కి యెట్లు విన్నవింతును? చెలి!

ఉ॥ ఏమని విన్నవింతు హరి • కిమ్మనకార్యగ నేమియుత్తునే
రాములునిట్లు చేసిరేన • గ్రాస్థలి లజ్జను వీడి శీఘ్రము
న్ధామము యశంబుఁ గోలుపడి • దానునకృత్యము నెట్లు చేయుదున్
భామల హాసగర్భమగు • పల్కుల కేరయొ లక్ష్యమైతిగా॥

ష:— అతనుఁ బోషించిన నాతని యడుగుఁబడి యనుమతింపఁజేసెదము.

రు:— శ్రీకృష్ణుండేమనునో? సఖీ!

సీ॥ బంధకీధార్ష్ట్యంబు ♦ బాలపూనెనటంచు
దామోదరుఁడునన్నుఁ ♦ దలఁపకున్న
లలన నిర్లజ్జయై ♦ కులవధూశీలంబు
విడిచెనటంచు భా ♦ వింపకున్న
కాముకిగాననుఁ ♦ గమలాయతాక్షుండు
స్థిరబుద్ధిఁ దానుజింతింపకున్న
పాణిలుమాలినదాటఁ ♦ బాలనఁజేయన
స్లలనవేఁడెనటంచుఁ ♦ దలఁపకున్న

తే॥ గీ॥ "ఉత్తమక్షత్రకులజాత ♦ యువతిమదిని
సద్భశువరు నెన్నుకొనుట దో ♦ షంబుగాదు"
అనిమనంబున మాధవుం ♦ డనుమతింప
కున్న ననునేగఁబోనివరా ♦ కున్న శౌరి॥

క:— అతఁడేమియు ననుకొనఁడు. ఇట్టిసందేహములమనమున నుం చుకొనకుము. దిట్టకాయౌందుము. మేమాసుదర్శనునితోసర్వ మును జెప్పి నీకొయిద్ధరింపెదము సందిష్టాంశమును మాత్రమే నీవాతనితోఁజెప్పుము. మిగిలినపని మేముచూచుకొందుము. (అనిసఖులు నిష్క్రమించి సుదర్శనునితో నీయుదంతమును వక్కాణించిరుక్మిణీపానదమునకంపి పోయుదరు) (రుక్మిణీ పూ ము వాంచి విచారించుచుండును)

(సుదర్శనప్రవేశము.)

రు:—(సంభ్రమముతోలేచి)భూసురరత్నమా! రుక్మిణియిదే నమస్క రించుచున్నది. (అనియడుగులకు వ్రాలును)
సు:—"కల్యాణ పరంపరా వాప్తిరస్తు! చింతితమనోరథ సిద్ధిరస్తు" (అనిదీవించి రుక్మిణీ నిర్దిష్టాసనమున గూర్చుండును.)
రు:—ఆర్యా! కులధర్మము నతిక్రమించితినని కోపింపక నావి న్నవించువిన్నపము నాలింపుఁడు. ఉపాయాంతరములేమి.

ట్లువ్రీవర్తింపవలసి వచ్చినందులకు క్షమింపుము.

సు:—సఖీజనము వలన సర్వమును తెలిసికొంటి. నేను కేవల సిద్ధాంతినై యున్నవాడను. కొంచెక సందేశమును జెప్పుము. శీఘ్రముగా రాజ సభకుంబోయి సెలవు గైకొనవలసి యున్నది

రు:—భూదేవా! జనకునితో నీయుదంతమును జెప్పకుడీ. కొంచెము నంగునుజూడీ! స్వకార్యాభిమానముంచి యొక్కార్యమును సాధించి నాకింతియు సుఖముల్ని కలకాలము నా కృతజ్ఞతకుం బాత్రుడవుగా నిదేవదంపతుల మన్నించుచున్నదానను.

సు:—రుక్మిణీ! వక్తవ్యావక్తవ్యములం దెలియనంతటి మూర్ఖుండనే? నన్నింతవేడుకొననేల! పోయి శ్రీకృష్ణగోపాలుని దోడి తెచ్చెద. సందిష్టాంశమును జెప్పుము.

రు:—

ఉ॥ అన్నకృపావిహీనమతి • యై శిశుపాలున కిత్తునంచు వి
ద్వన్నుతపూర్ణ సంగరము • తద్వ్రతశాలిత దప్పిపోడినే
చిన్నతనంబునందె యమ • సింహు నెనమ్మితి భర్తగా నని
బన్నముగాచినన్ను బర • పాలనసేయుదె భూసురాగ్రణీ! ॥

సు:—అయిన నేమి చేయుమందువు.

రు:—

ఉ॥ ద్వారకకేగి చక్రికిని • నార్యపరాక్రమశాలికిన్ గనన్
శౌరికి నీచరిత్రమును • సాంతముగా వివరించి యా మహో
దారుని దోడి తెచ్చినను • గారవగా సమకూర్పభూసుర
వారిని భక్తిజేతుసివ • సందనముల్ కృపతోడ బోవనే॥

సు:—శ్రీకృష్ణునితో విన్నవింప వలసిన విషయములు నాకు విన్నవింపుము.

రు:—మాయన్న పట్టుదలను విన్నవించి నేజెప్పంబోవు సంగతులం బాంచాలికి జెప్పి విన్నవింపుడు.

ఉ॥ ఇంతిపురంబులోనఁ జొర • నక్కఱలేమి ధనాశఁ గొల్చితేఁ॥
బహుధనకాంక్షనీకును • దద్భవత్కృతికి ముక్కియుఁ బాధకారియై
పింగళరాజసన్నుతయు • వేద్ధరుజాగతిచు నుండవచ్చునన్
చింతనుతో గృహాంతమున • పంకజనాభునితోడఁ జెప్పవే॥

పాత్రియుఁ దుడనామాటగా నిట్లువిన్నవించుఁడు.

ఉ॥ పాదుకసేయువేళ శిశుఁ • గాంచి జగాసతుఁగా జయించినన్
పాదుకసేసి శేషుఁ డజ • జాయనుగా నను సీకరింప గో
పాదగతాంతరేష్వ మమ • నాపతిరస్తుత్వమేవ" యంచుఁ బ్రా
ర్థనఁ బరిత్యజింతునిది • నమ్ముము నిక్కము జీవితేశ్వరా॥

(అని నిర్భంధము గొనక మిక్కిలి సమస్కరించును. భూసురుఁడు ఇంపుగుమాటల పోవుటకుద్యుక్తుఁడగును)

ఉ॥ వెన్నుని పూసనంబునెటు • వెన్నవలెం గఱఁగించెదో హరిన్
గొల్వన నెట్లు తెచ్చెదో ము • రద్వెషు నెట్టి వినీతిభావలన్
నన్ను వరించెనో భువన • నన్ను తఁడాలఁడు నన్ను జాయగా
మన్ననసేయు నెట్లు చిత్త • మార్గము నట్టిది యాశ్రయింపుమా॥

సు:—సర్వధా కార్యమును సఫలముగాఁ జేయుటత్నించెద. ఇఁకఁ బోవుట కనుజ్ఞనిచ్చెదవా!

రు:—(ముత్యముల హారము నుఁ జేబూని)

శా॥ భూలోకాధిపులు పూజసేసెదను నే • ముత్యాలహారమ్ము చే
త్రాలన్ముక్తను దీనురాలఁదగ నాతోఁ • బాలింపవే వేగ గో
పాలున్నెప్పు మకీయ జీవితము ని • ల్పవేఁడు మన్నాను స
న్నాభున్నంచెదో నిల్పుమంచెదో యికన్ • భాగమ్ము మీపైఁబడెన్॥


(అని మొక్కవేసి) మహీసురరత్నమా! సమయము వచ్చిన
ప్పుడు ఉత్తమపత్రిక యంపెదు జాతయగు యువతిఁ తనప్రాణ

ముంబారితో సమానముగా యెంచనను మాట మీ రెఱుంగనిదికాదు. కాన సుముహూర్త సమయమునకు మన్నే మీరు నాథు దగ్గర మొసంగవలెను జూడీ!

సు:— అమ్మా! ఆవంగిశము శాంతించుగాక! అచిరకాలములో విజయశ్రీసనాథుని గోపాలుని గనుగొందువు. శుభముహూర్త దినమునకిచట గోవిందుండున్నాడని ముమ్మాటికి నిశ్చయించుకొనుము. (అని సెలవు గైకొని నిష్క్రమించును.)

(రుక్మిణియు నిష్క్రమించును.)

ద్వితీయాంకము సమాప్తము.



తృతీయాంకము

రుక్మిణీ కల్యాణము.

1 శిశుపాలుఁడు, 2 అతనివర్మ సఖుడు, (చంద్రశేఖరుఁడు)

చ:— మహారాజా! మీనేత్రము లెఱ్ఱవాఱి యున్న వేమి?

శి:— కార్యాంతరాలోచనా మగ్నుఁడనౌట రాత్రినిద్ర చాలినది కాదు.

చ:— అంతవిచారింపఁదగిన యసాధ్యకార్య మెద్దియై యుండునో యానతిచ్చిన నేనిమునములో సాధించి తమయనుగ్రహము నకుఁ బాత్రుఁడనయ్యెదను.

చ:— భక్షించుటకుఁ బిండివంటకములుగావు.

శి:— పరిహాస మాడుచున్నారు. మిమ్ము నిన్నిదినములనుండి యాశ్రయించి కాలమును గడుపుచున్న నాకుసాధింపరాని కార్యముండునే!

శి:— గాదెక్రింది యెలుకవలె సదా పిండివంటకములభక్షించుచుఁ గంటకట్టి బలిసితివిగాన నీవట్లనుచున్నావు.

చ:— నిజము. నిజము కావుననే అదినన్ను ప్రేమించునో లేదో, అదినన్ను వరించునో, వరింపదో, అనిధ్యానించుచుందును.

శి:— అంతరమెఱింగి మాటలాడుము. రాజకార్యముల సాధింప సమర్థుఁడవే?

చ: మహారాజా! పరిహాసమాడు బాఁపనయ్యనైనా మీశోకము. నాక్షేమనిధి వారిమొందులకు. సదామిమ్ము వినోద పఱచుటయే

కదా నాపని.

శి:— సభలోనైన నీవిట్లు మాటలాడవచ్చినవాఁడవు కదా! బాపన చదువులోనెనుగాని బుద్ధి ముసుపటికే యునినట్లు నీకేఘాందసము వదలకున్నది.

చ:— నేనెప్పుడైన సభలోఁ దప్పుగా మాటాడితినే! ఇప్పుడు మాత్రము నేనేమైన తప్పు మాటాడితినే

శి:— స్త్రీలోలుఁడనని యంటివి కదా!

చ:— నేనట్లంటినా?

శి:— అది నన్ను వరించునో లేదో? అది నన్ను ప్రేమించునో లేదో? అని సదా ధ్యానించుచుందువని యంటివి కదా! దానికర్థమేమి?

చ:— మహారాజా! నిజమాడిన నిష్ఠురముగా నుండును గాని నీవు రుక్మిణిని బలాత్కారముగాఁ బరిగ్రహింపఁదలఁచుచుంటివా లేదా? సదా తత్ప్రాప్తికై చింతించుచుంటివా లేదా?

శి:— నేనెప్పుడును జింతింపలేదు. చింతింపఁబోలేదు.

చ:— అలనాఁడుద్యానవనవిహారసందర్భమున నాతో నుడివిన మాటల జ్ఞప్తికిఁ దెచ్చికొమ్ము.

శి:— ఏమి చెప్పితినోయి? ఓహో! నన్ను మూఢుని జేయుచున్నావు.

చ:— రుక్మిణియందు నా మనసు లగ్నమయ్యెననియు నా మేనమాత్రిమా నన్వరింప నుత్సుకగా నున్నదనియు నీ ప్రార్థ్యమునకు శ్రీకృష్ణుఁడు విఘ్నకారియనియు, నేను జరాసంధాది రాజుల సహాయము చేసికొని కృష్ణుఁడు కన్యనిచ్చుట కంగీకరింపకున్నను రుక్మిణి కృష్ణునే వరింపఁ దలంచినను బలాత్కారముగాఁ బరిగ్రహింతుననియు నంటివి గదా! దాని రాత్రిమాత్ర నిద్దుర పట్టినది కాదు మీకన్న తెల్లవారితినని.

శి:— ప్రసక్తి లేని విషయముల నుచ్చరింపరాదని నీకు మొదటే చెప్పియున్నాను.

చ:— అందరాని పండ్ల కాసించు హ్రస్వుని పగిది దుష్ప్రాపయగు రుక్మిణిం గోరుచుంటివి.

శి:—కొంచరాని పంక్తేమి? చెల్లఫుటరానివానికింగదా యుందవు. నా కైత్తివానికన్నియునంది వేయగును.

చ:— శిష్టను లేనియాదుదానిని వివాహమాడరాదు. మఱియు సకలారాతి శిక్షకుండగు కంసధ్వంసితో విరోధించుట యకృత్యము కలాపరాధ పర్యాప్తి చేసికొందువు.

శి:— కంసధ్వంసి మన్మ్మమిచేయంగలడు. మితిమీఱినం గొప్పవాడింఛి కన్యను స్వీకరించెదను.

చ:—నీకు బాంధవుండును భగవంతుండును నగు శ్రీకృష్ణునితో విరోధించి కన్యను స్వీకరించుట శుభప్రదముగాదు. అదియుంగాక యాకన్యను మీబావ గ్రహించిననేమి? నీవుగ్రహించిన నేమి?

శి:— వయస్యా! ఇట్టి సమాధానములంజెప్పుచు గోపాలుని స్తుతింపకుము. నేనద్దానికోర్వంజాల.

చ:— హితముపల్కగ రుచించినం బరిగ్రహింపుము. రాజమార్గమునం బ్రవర్తింపంజూచి భృత్యుండూరకొనరాదని పెద్దలందురు.

శా॥ సర్వేశుండిల శిష్టరక్షణము దుష్టధ్వంసము జేసి యీ
యుర్వీభారమడంప నెత్తె హరియుం బూనందెంచుమీ
యుర్వీశా! యదిగాక బావయగు నీకు న్నద్దుండా కృష్ణుండే
సర్వంబున్నదనెంచి మానుమిక నా సర్వాత్ములో వైరము॥

శి:— వయస్యా! కృష్ణుని స్తుతింపకుమని వన్నే చెప్పితిని. భీష్మకుండు కన్యనిత్తునని ప్రార్థనంపిన మనమంగీకరింపవచ్చునా!

చ:—అట్లయిన నిక్కణికి పాణిగ్రహణంబొనరింపంగోరవచ్చును. కాని.

శి:— ఇంకను హరిపక్షపాతమునే పట్టుచుంటివా?

అనర్థమూలకము గాన నిష్టములేని యాదుదానిని కోరుట తగరాదని.

(అనప్పటికి దౌవారికుండేగుదెంచి) “జయతు జయతు మహారాజా” (అనును)

శి:— ఏవరక్కడ

కౌ:—(దండహస్తుఁడై వచ్చి) పరిధానామాత్యుఁడుభవద్దర్శనమునకై వచ్చినమయమును బ్రతీక్షించుచున్నవాఁడు.

శి:— రావచ్చును.

కుశలబుద్ధి:—(మంత్రి ప్రవేశించును.)

శి:— మంత్రిపుంగవా! ఆసనమలంకరింపుఁడు.

కు:— చిత్తము.

శి:— వింతలేమైనఁగలవా!

కు:— నేఁటికేలినవారు నెలనుండి ధర్మాసన మధిష్ఠింపఁ దయచేయమిరాజకార్యములు బహుళములై దీర్పరాకున్నవి. సాధ్యమగునంతవఱకుఁజక్కఁజేయుచుంటిని కాని దేవరవారు ధర్మాసనమలంకరింప దయచేయమికిఁ గారణము తెలియమిఁ జింతించుచుండ దేవవారస్వస్థులై యున్నారని తెలియవచ్చినది. దానదవద్దర్శనార్థము వచ్చినవాఁడను.

శి:— సచివమణీ! శరీరమున కేవిధమైనచీకాకును సంభవింపలేదు. కాని యొకవిధమైనపరితాపముకల్గియున్నదిఅయ్యది యిట్టిదని చెప్పవలను పడదు.

కు:— మహారాజా! అరుణకాంతులు వెదఁజల్లు మీ బలిష్ఠకాయము లంతి దినములలోఁ బాండిమము వహించియున్నది. మీ కన్నులెఱ్ఱవాఱియున్నవి. మీయుంకువ తిలకింపనిద్దియోచు ష్కరకార్యమును సాధింప దీర్ఘాలోచన చేయుచున్నట్లున్నది.

శి:— అఘటనఘట నాసమర్థులగు మీవంటి మంత్రిపుంగవులుండ నసాకసాధ్య కార్యములుండునే?

కు:— మహారాజా! ధీరోదాత్తులుగాన మీభావములు బయలుపడవు.

శి:— భీష్మకుండుగాని రుక్మిగాని రుక్మిణీపాణిగ్రహణ విషయమున నేమైన వార్తనంపిరా?

కు:— చిత్తము! మహాప్రభో! విదర్భ దేశాధీశుఁడిదె కన్యనిచ్చెదనని శుభలేఖను జిత్రపటమును బంపియున్నవాఁడు. సెలవై

నా నిదర్భ్రా హారుని ఘటికి రావించెదను (అని రెండింటిని సహా
గ్రహింతును)

శి:— శీఘ్రముగ రానిమ్ము.

కు: కాంచ రికా! పోయి విదర్భ రాజంపిన దూతం దోడ్కొని రమ్ము.

(శీఘ్రముగా మి ప్రవేశించి సాష్టాంగ నమస్కారమాచరించి కూర్చుండును.)

శి.— మీ రాజు గారును యువరాజ పరులు గుశలమే? తక్కిన రాజ మూతు
లెల్లరు సుఖులే?

శీ:— ఏలినవారి దయావలన నందఱుఁ గుశలులే?

శి: — రాజమాత రుక్మిణి నిరామయయే?

శీ: — చిత్తము.

శి:— కృష్ణునందు యామె తనమనము మఱల్చుకొనెనే?

శీ:— కన్యాంతఃపుర వార్తలు నాకుఁ దెలియవు.

శి:— స్వయంవరమునకుఁ బిల్వనచ్చితివా? పెండ్లికిఁ బిల్వవచ్చితివా?

శీ:— శుభలేఖం జదివిన నేలినవారికంతయు విశదముగాఁగలదు.

శి:— మంత్రిపుంగవా! శుభలేఖం జదివి వినిపింపుము.

(మంత్రి శుభలేఖం జింపి యిట్లు చదువును.)

"శుభమస్తు స్వస్తి శ్రీ శ్రీ శ్రీ చేదిరాజ్యరమాసమాలింగిత
చైద్యదశీకుమార వ్యాప్తారాజ కేగీయమానయశులైన సమస్తరాజచ
క్రశిరోమాణిక్యరంజిత పాదపీఠులైన రాజాధిరాజశిశుపాలమహారాజు
లుంగారి చరణసరోజముల సన్నిధికి:-

విదర్భదేశాధీశ్వరుండు భీష్మకుండాశీర్వదించి వ్రాయుశుభలే
ఖార్థములు.

అనురూపవరాన్వేషణావసరమున మీరే మాప్రియపుత్రిక
నుకూలు చిరంజీవి రుక్మి సిద్ధాంతీకరించినవాఁడు. కాన నీవైశాఖ
శుక్లపంచమీ సౌమ్యవారమున మీనలగ్నము ప్రశస్తమైయున్నదని

సిద్ధాంతులు సెలవిచ్చియున్నారు. మీరా శుభముహూర్తమునకు
సమస్త సామంత రాజ బాంధవులకు [illegible] నత్రిచామ
రాదిసమస్త మహారాజ [illegible] బాధ్రిం
చుచున్నవాడను. నాకు గైకు [illegible] యుచున్న
వాడను. ప్రత్యుత్తరమానమున [illegible]

మంగళంబగుత శ్రీ శ్రీ శ్రీ

విదర్భదేశాధీశ్వర భీష్మకమహారాజు.

భీ:— వయస్య! వింటివా! నాకన్నన ధరుడెవ్వడీ జగమున లభించు నోయి.

చ:— కృష్ణుడు తలంచిన నీగర్వమడంచి రుక్మిణిని బలిగ్రహింపలేక పోడు.

భీ:— అతిసితరము గాదు. జరాసంధుని దాడి కోర్వజాలక జలధిద్వారకకు నెలకొల్పిన యాగోపాలుడు జరాసంధాది రాజన్యులతో లవగు మహ్మునిచే [illegible]

చ:— అనుర్వాగ్రుడను నీకును సాహాయ్యమిది. తెల్యు పయనముక మ్మ్రు నీకర్మమెట్లున్నదో?

భీ:— మహారాజా! సెలవు సంగుడు

భీ:— అమాత్యా! వైశాఖ శుక్ల పంచమీదినము మహారాజావారికి కల్యాణముగాను బట్టణమంతయు శృంగారింపజాటింపుము. వివాహమునకు తరలి [illegible] నాయాజ్ఞపత్రము. జరాసంధాది మిత్రులకాహ్వానము (బంపుము. భీష్మకుని కట్టే పమ్పుచున్నామని సవినయముగ ప్రత్యుత్తరమును వ్రాసి వీనికిమ్ము.

చ:— చిత్తమని సెలవుగైకొని నిష్క్రమించును. శీఘ్రగామియు నిష్క్రమించును.

భీ:— (చిత్రపటమును జూచి) వయస్యా! ఎన్ని దినములకీ రుక్మిణీ విగ్రహమును గన్నులారజూడగలిగితిని. ఆహా! అఖిలలోక రమణీయమగు [illegible] సౌందర్యమునకు దలకించితే!

సీ॥ కుంకుమాంచితసుమాగరు ♦ గాలితో వ్యాపనపరాగ
పాపటయానుగతి ♦ వంకబొమలు
చిద్దనకస్తూరి ♦ తిలకంబు కెంపుల
కమ్మలత్రనొప్పు ♦ కర్ణయుగళిఁ
గడలనివాసనయా ♦ కన్నుదోయి యసుమాంద
హాసాంచితంబును ♦ యధరపుటము
నీలాల కమ్మంత్సం ♦ సొలపుప్రదేశంబు
నరుణాంకములఁ జెప్ప ♦ టద్దములను

తే॥ సీ॥ వఁడుటామలకాంతిని ♦ బరిహసించు
నింతి తనుకాంతిఁ దిలకించి ♦ తేపయున్నా
డాగగా దీనిఁ బొందంగఁ ♦ దలపఁ బోవఁడు
కాము జైనను ధిక్కృతి ♦ కాముఁ జైన॥


తే॥ గీ॥ పఱిగుపలుచని తెల్లపు ♦ పరికి
గాంతివల్తెవాటు వేసిన ♦ కావిబట్ట
విమలతనువల్లి కెంతయు ♦ వింతచెలువ
మిమ్ము మున్నదో కంటివా ♦ యిష్టసఖుఁడ.

(తెరలో గంట మ్రోగును.)

వి:— మహారాజా! స్నానము నకు వేళ యైనది. లెమ్ము. భుజింతము.
రా:— నీ కప్పుడు భోజనము మీఁద నే చింత. పదము.

(అని యిద్దరు నిష్క్రమింతురు.)

తృతీయాంకము సమాప్తము.



చతుర్థాంకము.

రుక్మిణీ కల్యాణము.

[(1) బలరాముఁడు, (2) శ్రీకృష్ణుఁడు]

బ:— కృష్ణా! [illegible] చూచితివా

కృ:— నాకేమియు తెలియదు [illegible] లేదు

బ:— [illegible] సౌందర్యరాశి యగు భీష్మకసుతను జూచితివా?

కృ:— చూచితిని. అది భీష్మకసుత యా! అది మా రుక్మిణి! అన్నా! దేవకాంతలు సైతము నామెముందర దిగదుడుపుగా నుందురు గదా?

బ:— నిజము.

కృ:— ఆమెకు వివాహమయ్యెనా?

బ:— లేదు

కృ:— ఇంతవఱకు [illegible] మో?

బ:— [illegible] స్వయంవరము [illegible]

కృ:— [illegible] తీసుకదా!

బ:— [illegible]

కృ:— ఆకన్య నెవరికిచ్చెదరో! [illegible] లేవైన గన [illegible] హోమి? లేక స్వయంవరము చాటింతురా? లేక కన్యయు

వరిస్తున్న సంబంధిగానంగీకరించినను భరించెదవా?

బ: — కృష్ణా! మనము పెద్దకిగినవాడగా పెద్దమైనవాని విషయ
చెప్పవలె ఇప్పుడు పెద్దమైన కార్యము వచ్చియున్నది

కృ: — నాకా వృత్తాంతమంతయు తెలియింపగోరుచున్నాను

బ: — కన్యనాటినుండి నేటివరకు శ్రీకృష్ణునే భర్తగా బడయగోరు
చున్నదట. తల్లిదండ్రులును వారి పరమును చాటింపుచున్నారట.
కాని నేడు రుక్మి పట్టుదలచే బలాత్కారముగా [illegible] లేకున్న, శిశుపా
లునకిచ్చుటకు జననీజనకులు సంసిద్ధులై యున్నవారట.

కృ: — (చిరునవ్వుతో) రుక్మి కుండవలెనా చేతగానివాడే. కన్యకను
ష్టుడైన వరునిగూర్చ సంగీకరించెనే! కొడుకు దుడుకు తనము
ను వారింపలేకపోయెనే? అయ్యది క్షత్రియాచారమే?

బ: — కృష్ణా! శిశుపాలుడు తనకాతలోదరికియున్న బలాత్కార
ముగా బరిగ్రహించుటకు బ్రయత్నించుచుండెనని చాటు
ల మాటలమూలమున వినికావలయు. రుక్మియు భయపడి యీ కార్య
మును నిట్లు చేయుట కంగీకరించి యుండునని తోచుచున్నది

కృ: — శిశుపాలుడా! నీవు నా బలాత్కారముగా బరిగ్రహించుటా!
మిత్రమును నవమానించి నేనేపోయి కన్యంగొనివచ్చి యామెకి
ష్టమును బరిగ్రహించెదను. లేకున్న నామెకిష్టమైన వరున
కిచ్చి సంరక్షించెదను.

బ: — కృష్ణా! త్వరపడకుము. ఒకయబలార్థము బంధుజనులలోఁ
బోరుసంభవించును. తల్లిదండ్రులకు నన్నదమ్ములకు శిశుపా
లునకిష్టమగు కీడు మనకేమి?

కృ: — [illegible] ము నా యబలను నన్వేషింప నుత్సుకయు [illegible]
[illegible] రక్షింపక చేతగానివానివలె విడుచుటయు [illegible]
[illegible] విషయము.

[illegible] సత్యముగా నమ్ము నీవిట్లు [illegible]
[illegible] యెట్లు చేయవచ్చును.

కృ: [illegible] శిశుపాలుడు మనకు విఘ్నకారిణై

వారల నెదిరించుచున్నవాఁడు. మేనత్త కోర్కె ననుసరించి వాని ననాథములఁ జేయుచున్నాను. ఇఁక శిశుపాలుఁ! కన్య [illegible].

బ:— (ఆత్మగతంబుగా) [illegible] ఉలూక బట్టి ము నీ సహాకారమును బ [illegible] నాశించి [illegible] గా నీకామెను బరిగ్రహింపను [illegible] యున్నది.

కృ:— [illegible] పత్నిగా నామెను బరిగ్రహింప నా [illegible] ఉత్సాహము [illegible].

బ:— సరే! వివాహమునకు మనల నాహ్వానించెదరు. అపుడు మాకే ట్లవకాశమో యట్లే చేయుదము.

కృ:— ఇంక నవకాశమేమి? రాక్షసమున నామెను బరిగ్రహింప నాలోచించుచున్నవాఁడను.

బ:— అట్లే చేయుదము. సెలవొందెదను.

(అనునప్పటికి భృత్యుఁడేతెంచి బ్రాహ్మణుఁడొకఁడు భవద్దర్శనార్థమై విదర్భనుండివచ్చెనని మనవిచేయును)

కృ:— శీఘ్రముగాఁ దోడ్కొని రమ్ము.

సుదర్శన ప్రవేశము.

(ఆసనమునుడిగి ప్రాంజలియై శ్లోకమును జదువుచు నమస్కరించును.)

కృ:— శ్లో॥ మహావిష్ణుస్వరూపాయ మహీసురవరాయతే।
నమస్కరోమి కృష్ణోహం దానస్తేపృథివీసుర॥

సు:— 'నావిష్ణుః పృథివీపతిః' యనున్యాయముచే మీరును భగవత్స్వరూపులే గాన నేనిదే యంజలి ఘటించుచున్నాఁడను.

కృ:— ఎచ్చటినుండి యెచ్చటికిఁబోవుచు నిచ్చటి కేఁగుదెంచినారు. నేఁడు మీరాక నాగృహము పవిత్రమయ్యె! నేనన్యుఁడనైతిని. మీరాకకుఁ గారణమేమైయుండునో యానతిచ్చిన మీభృత్యుఁడు మీవాంఛితమును దీర్ప సంసిద్ధుఁడై యున్నవాఁడు.

సు:— కృష్ణా! ఆర్తశరణ్యా! విదర్భనుండి రుక్మిణి పంపవచ్చినవాఁడ

సూ. మఱియు భగవద్వ్యవహారపురహస్యములు దర్శించిన నా
యకురాసులడంగునను శ్లోకము నిటు కీర్తించితిని.

కృ:—భీష్మకభూపాలుఁడు నిరామయుఁడుండెనా? రాజకుమారులెల్లరు సు
ఖముగానున్నారా? సుశీల రుక్మిణి కేఁగుశలమే?

సు:—చిత్తము.

కృ:—ఇలాఁటిలింక! శీఘ్రము రుక్మిణి సందేశమును విన్పించి వీనుల
కు విందొనర్పుము.

సు:—

ఉ॥ ఆర్తశరణ్య భక్తసుల • పాపహారి కృష్ణదయాంతరంగనా
భర్తవునీవ దేవ మని • బాల్యమునుండియు నమ్మియుండనా
ధూర్తుఁడు చైద్యుఁడయ్యెపతి • తోయజలోచన గావుమంచున
యార్త యనాథరుక్మిణి కృ • తాంజలియై తగవిన్నవించెడున్॥

మఱియు నామె నామాటుగా విన్నవింపుమని చెప్పిన యంశ
ములనవధరింపుము.

సీ॥ అన్నసిద్ధయుఁడనుఁ • నన్నుగట్టుట కెంచ
జేదిరాజకువేగ • జీవితేశ
బాల్యమ్మునుండి నేఁ • బ్రాణేశుగా నిన్నె
నెమ్మనంబున నెంచి • నమ్మియుంటి
వారించెకలదు వి • వాహంబునా మీఁద
ద శిశుపాలుపాణిగ్రహము • శక్తి తాళ
హానిభంగముదోఁచఁ • బ్రాణంబువీడిన
సుదతీమణులఁ

తే॥గీ॥ గర్వసంభవన్నవాక్యంబు • గాఁడంచ
కయ్యనను వేగఁబోవరా • వసుదేవపుత్ర
యని మనవి సేయుమనెను ర • క్మిణీసుకీర్తి
యూభక్త నీవె దీనబంధు • దయామునాథ॥

మఱియు శ్రీకృష్ణుండును నాకిదె శుభలేఖ వ్రాసి యంపుకొ నెను. చిత్తగింపుడు (అని చేతికందిచ్చును.)

కృ:— మీరాజుగారి క్షేమముగా నుండి జెప్పవచ్చితిరా?

సు:— రుక్మిణి శ్రీకృష్ణునకు నా సందేశమును విన్నవించి యీతనిం దోడితెం డని నను బ్రార్థించిన పిదప నే సెలవుగైకొని మహారాజు కడ కేఁగితిని. నేనా యంశమును మనఃసేయక ముగ్ధభూపతి ద్వారకకుం బోయి శ్రీకృష్ణునకీ శుభలేఖను సమర్పించి యాతనిం దోడుకొని రండని యాజ్ఞాపించెను. కానఁ గార్యద్వయ సాధన భారము నాపైఁ బడెను.

కృ:— (శుభలేఖను బఠించి కోపముతో)

శా॥ శిక్షింతున్ శిశుపాలమాగధరిపు • శ్రేణిన్ హుటంపత్తుఁ జెన్
రక్షింతున్ శరణాగత ప్రియమణిన్ • రాజ్యాపదం బాపినే
[redacted] గ్రహింతు సుదతీ • నా ప్రజాశీక్షింపనే
దక్షీణంపు బలంబుఁ జూపుమయం • బామెన్ ప్రతీక్షింపఁగా॥

(శాంతించి) మఱియు క్షత్రియులకు శరణాగతరక్షణము స్వకర్తవ్యము కాన నదియే విధియై యున్నది. అట్లగుట నశ్వరముగనే శరణాగతను సంరక్షింపవచ్చెదనని రుక్మిణితోఁ జెప్పుడు. మఱియు శ్రీకృష్ణుఁడు శుభలేఖంజూచి చాలసంతసించెననియు శుభముహూర్తదినమునకుఁ దప్పక వచ్చెదనని యు మీరాజునకు విన్నవింపుఁడు.

సు:— శ్రీకృష్ణా! సనకాది మునిచంద్రులకు సైతము అలభ్యమగు మీ దర్శనముఁ జేసి కృతార్థుఁడనైతిని. నా జన్మము సఫలమాయె. నెయ్యాను సెలవిమ్ము. పోయివచ్చెదను.

కృ:— మహీసురపుంగవా! ఈ భూషణాంబరములఁ బరిగ్రహించిన

ను ధన్యునిఁజేయుఁడు. (అని భృత్యుఁడుకొనివచ్చిన భూష
ణాంబరములఁ గృష్ణుఁడందికొని బ్రాహ్మణునకిచ్చెను.)

సు:—(పరిగ్రహించినవినయముగా) ముసలివాఁడను. వేగఁబోవ్వా
లను. రుక్మిణినాకై యెదురుచూచుచుండును. నేనాలస్యము
నేసిననామెకుఁ బ్రాణభంగమువాటిల్లును. కాన సెలవిమ్ము.
బలభద్రా! సెలవిమ్ము.


కృ:బ:—(పర్యాయముగా)మంచిది.(సుదర్శనుఁడునిష్క్రమించును.)

కృ:—బలభద్రా! ఇంకసందేహమేల? రాత్రిసమున రామను బరి
గ్రహింప జేపు పనయముకమ్ము. వలయుసామగ్రి నాయ
త్తపఱుపుము.

బ:—అట్లేచేసెద. (అని యనుమతుండైపోవును. కృష్ణుఁడును ని
ష్క్రమించును.)

చతుర్థాంకము సమాప్తము.





పంచమాంకము

రుక్మిణీకల్యాణము

రుక్మిణి. అరవింద. కల్యాణి.

రు:- సీ॥ పోవ్రసత్రమ్మగా ♦ భూసురశ్రేష్ఠుఁడు
విన్నవించెనొ నాదు ♦ విన్నపంబు
తెచ్చునే హరినిభూ ♦ దేవుఁడిందు నీయింక
వచ్చునే నను బ్రోవ ♦ వైదర్భుఁడిచట
తలఁచునే నాకాంతుఁడు ♦ దారగా నను నేఁ
కలుగునే నాకంత ♦ గౌరవంబు
తలఁచునో తప్పుగా ♦ నలినాక్షుఁ డిదివిని
మన్నించునే నన్ను ♦ మానవతిగ

తే॥ గీ॥ రాజులెల్లరు వేత్రితో ♦ రథగజాది
వాహనాయుధులైరి గాదె ♦ వచ్చుయుద్ధి
భూసురుండింత తడవేల ♦ చేసెనొక్కొ
హరియు రాఁడయ్యెనేలొకో ♦ పురముకింక

క:— గడియకొక్క గడియకో వచ్చునేమో?

రు:- సీ॥ ద్వారకచేరెనో ♦ దారిలో డస్సెనో
ధరణీసురుండేల ♦ తడవు సేయు
జలజాక్షు రక్షింప ♦ సమయమయ్యెనో లేదో
మన్నింపఁబడి వచ్చె ♦ కృష్ణునింటి

సుఖముగానుండెనో • శుభము హార్ద దినంబు
మఱచెనో కాపన్న • మనసులోన
చనుదెంచువోనేడు • జలజాక్షసహితుండై
గౌరియార్యుర్కృష • గావకున్నె

తే॥ గీ॥ సంక్రీర్తనాస్త్ర బంధము • దైన్యభేది
యాశ్రితావనుండనో పదా • హామునకకటు
లగ్నమానసన్నమస్కృతి • లానిలింపుం
డింక రాండమ్యో నాకింక • నేవమనిద్దు॥

క:— విచారింపకుము. భవానీదయావలన నవశ్యము బ్రాహ్మణుడు శ్రీకృష్ణసమేతుండై వచ్చెయును.

(సుదర్శన ప్రవేశము)

రు:— (ఆవనతముఖియై) ఓ పరోపకారపారీణా! సజ్జనబాంధవా! రుక్మిణియిదే సాష్టాంగ మాచరించుచున్నది.

సు:— కల్యాణీ! కార్యము సఫలమైనది.

రు:— మహీసురరత్నమా! మాధవుండేమనె! యేమ్యాదచేసెనే?

సు:— ఉ॥ మెచ్చెభవద్గుణంబు సమ్మోదధనంబు నొసంగెనాకుందా
వచ్చెను చక్రినేడుశిశు • పాలదరాసు తూండజయించినన్
హెచ్చగు వైభవంబునగ్రహించును • రాసుతులడ్డమైననా
చిచ్చర కంటియడ్డినను • చెందజనందడు చేయుగన్యకా॥

బాలా! అమూల్య వస్త్రాభరణములనొసంగినను గౌరవించెను. అతండును నిన్నేయనుకరించు చున్నవాడు. శ్రీ దయచేయును.

రు:— ఆర్యా! మీయనుగ్రహమువలన నాకోర్కె సఫలమైనది మీ ఋణము నేనేమిట తీర్పగలను. ఇదే ప్రాంజలినై భక్తితో నమస్కరించెద

సు:— తల్లీ! నీమూలమున నాదరిద్రము విచ్ఛిన్నమైనది. నాయొఖ

ము లంతరించినవి. సెలవిమ్ము పోయివచ్చెద.

రు:— చిత్తము. దయయుంచుడు (సుదర్శనుడు నిష్క్రమించును) (తెరలో) తెల్లవారిన వివాహము. పురజనులు తమయిచ్చ వచ్చిన మనస్సుల ధరింపుడు ఇళ్లను శృంగారింపుడు (అని రాజాజ్ఞ చాటింపబడును)

రు:— గౌరీ! తెల్లవారిన వివాహముట! శీఘ్రముగా విందుని రప్పింపుము (అని ప్రార్థించుచు సఖులుండగా నిష్క్రమించును)

1 భీష్మకుడు. 2 రుక్మి 3 కుశలి. సభాభవనము

భీ:— కుమారా! నీపట్టుదలనుబట్టియే మాతల్లికిష్టము లేకున్నను రుక్మిణికిష్టము లేకున్నను రుక్మిణిని శిశుపాలునకిచ్చుట కంగీకరింపవలసివచ్చినది

రు:— నాన్నగారూ! నాపైనింద మోపకుడు పరిశీలితమైన శిశుపాలునితో సరియగు మహారాజుగలడే? మీరేయాలోచింపుడు.

సీ॥ ప్రాయము బాహువిక్రమము ♦ బంధుసహాయము గల్గిరాజ్య
శ్రీయుతుండైయరాతుల ♦ సేవిత పాదసరోజుడైన యూ
దురాయత కీర్తిచైద్యుని మ ♦ హామహు వీడికుమారి కామశి
ష్యాయల వానికిచ్చుటది ♦ న్యాయమె రాజులు సర్వరేమినున్

మఱియు జరాసంధ శిశుపాలాది మహారాజ సహాయముంట మనరాజ్యము శత్రుదుర్భేద్య మగును

భీ:— కృష్ణుండుమాత్రము మనుష్యమాత్రుడని తలంపకుము. తలంచినచో భువనము నొక్కని మనమున జయింపగలడు. పురహరుడును నాతనిఁ బోర గెల్వఁజాలఁడు సుమా!

రు:— నాన్నగారూ! అతనినట్లుపొగడకుడు. అతడేయంతటి పరాక్రమవంతుడైనచో జరాసంధుని దాడికోర్వఁజాలక దశ పట్టణమును వీడుటేల సంభవించును.

భీ:— పోనిమ్ము! నీకోర్కి సఫలమైనది. కల్యాణమునకుఁ గావలసిన సామగ్రి సిద్ధముగా నున్నదా? శిశుపాలునకు మర్యాదలు సమముగా జరగుచున్నవా?

రు:— జనకా! అతనికేలోపమును లేదు. కానిమీరు కన్యనిచ్చుటలో విముఖులనియు నాపట్టుదలనుబట్టియో మీరీకార్యమునం బ్రవర్తించుచుంటిరనియు నాతఁడువిని మిగులవిచారించుచున్నవాఁడు.

సూ:— అంతకట్టి విచారములేదు. ఎట్లయిన వివాహము నిర్విఘ్నముగా నెఱవేరినంజాలునని చూచుచున్నవాఁడు

భీ:— సచివా! కుమారా! శ్రీకృష్ణుఁడుదయమున వచ్చునని తెలియవచ్చుచున్నది. అతనికెదురేఁగి విడిదిచూపి మిగులఁగౌరవింపవలెను జుమీ!

రు:— బాహ్యోద్యాన ప్రాసాదమాతని కిచ్చి గౌరవింతము.

భీ:— మనము రాజులెల్లరునూరనుండి యాతనినూరి వెలుపలనుంచుట న్యాయము.

రు:— అతఁడు రాజులెల్లరతో నుండఁదగిన వాఁడు కాఁడు.

మం:— మహారాజా! ఉద్యానవనము సొగసుగా నున్నది. అందు శ్రీకృష్ణునకు బసయీయ వచ్చును. అదియనుచితముగాదు.

భీ:— సరే! కాని నాకుమారుఁడెల్లపుడు శ్రీకృష్ణుని ద్వేషించుచుండును, అతనికి గౌరవలోపము కల్గిననుపద్రవము వచ్చును. కావున నప్రమత్తులరై మీరుండవలెను. లేకున్నఁ బాతకమునకుఁ గుమారునైన శిక్షించెదను

మం:— చిత్తము. యువరాజున కామాత్రము తెలియదా!

రు:— నాన్నగారు భయపెట్టుటకట్లనుచున్నారు.

భీ:— కుమారా! మంత్రిపుంగవా! శ్రీకృష్ణునియందే కార్యభారమును మోపి యాతని గౌరవించిన మనకార్యము నిర్విఘ్నముగా నెఱవేరునని నాయాశయము. అతనికి మనయందతి

కపుడు దయాళులగు శిశుపాలునకుఁగూడ మేనత్తకొడుకు ఉభయపక్షముల వారికి హితుఁడౌట నాతనిపై నీభారము బెట్టెదము.

రు:— ఏపనియందాతని నియమించి గౌరవింప నాలోచించుచున్నారు?

భీ:— కన్యా భూషణరత్నములు కలహ కారణములు. కన్యాగోప్రాజకేళీ సందర్భమున నొకని రక్షకునిగా నియమింప వలసియున్నదిగదా! ఆభారము నాతనిపైవేసి గౌరవింతము.

రు:— ఈవిషయమున నాతని కవకాశమీయరాదు. శిశుపాల జరాసంధులే యాభారము వహింపుచున్నారు. నేనును రక్షకుండనై యుండెదను.

భీ:— మనకార్యమేల యాతనిపైఁబెట్టరాదా? చక్రినంతటి ధీరాగ్రేసరున్న రాజులెల్లరు గడగడలాడనాంకగే?

రు:— ఆతనికి దుర్బుద్ధిపుట్టిన మనమేమి చేయఁగలము.

భీ:— శిశుపాల జరాసంధాదులును నీవును నప్పుడేమయ్యెదరు?

రు:— ఎవరును రక్షకులై యుండనక్కరలేదు. రాజలోకమెల్లఁగన్యం జూడ నిలువకయుందురు. అప్పుడు వారే రక్షకులయ్యెదరు. సేనాసమేతమై రుక్మిణిపోవుచ్చును.

భీ:— నీయిష్టమువచ్చినట్లు నడిపింపుము. (అని లేచిపోవును. రుక్మియు, మంత్రియు నిష్క్రమింతురు)

మాతృగృహము, తల్లి రుక్మిణి, అరవింద, కమల.

(అసిధరులై భటులు వెలుపల నుందురు.)

రు:— తల్లీ! భవానికిమ్రొక్కవచ్చెద ననుజ్ఞయిమ్ము. (అనుచు రుక్మిణి తల్లియడుగుఁదమ్ములపైఁ ద్రాలును.)

"భజస్వమహాబాహుం శ్రీకృష్ణంభర్తార" (అని దీవించి ముద్దాడి యనుపును.)

(సఖీసమేతయై నిజమందిరము నకరిగి సిద్ధయై నిలువఁబడి.)

రు:— సఖి! రాజలోక .. నఁ గృష్ణుఁడుండునే

క:— మహాత్ములు శీతధనాఢ్యుల నెన్నఁడు బ్రోచు

చె:— శుభలక్షణ మెట్లు?

ఆ:— ఇదె మహాస్వస్తి యగు శకునము పూరింపనున్నది. రమ్మ శుభశకునమైనది ఇదే! భావికార్యసఫలతను సూచింపఁజాలియున్నది.

రు:— గౌరీ! నాయమ్మ నీవు సఫలముగాఁజేయుము. రాజలోకమునఁ గృష్ణుఁడు నాకంటఁబడఁడమ్మ. రాజలోకమూ మహామహాని తేజోవిశేషముఁ విరోధనరాశిగు లగుఁగాక! ఆశ్రీకృష్ణునకు విజయమగుఁగాక! (అని ప్రార్థించుచు బయలుదేరును.)

(ఖడ్గధారులచేఁ బరివేష్టింపఁబడి సఖీసమేతయై రుక్మిణీభవాన్యాలయమునకు మందగమనముగాఁ బోవుచుండును. రాజులందరు ద్వారమును వదలి యిరుప్రక్కలనిల్చి రుక్మిణిని తదేకముగాఁ జూచుచుందురు)

(1 భవాన్యాలయము. 2 రుక్మిణీప్రవేశము. 3. సఖీప్రవేశము.)

(4 రుక్మిణీ భవానీప్రార్థనము)

ఉ॥ అమ్మ! భవాని! గౌరి! మది • నాశ్రితరక్షకురాలవంచు నేసదా
నమ్మితినమ్మ నిన్ను హరి • నాథునిగా మది కోర్చవమ్మ మా
యమ్మ నమ్మితి నన్ను కరుణ • గా మనసార ననుగ్రహింపవే
నమ్మినవారి కాపదలు • నాశము గావె దమ్మ యార్శ్వతీ!॥

ఉ॥ అయ్యవరా విహీనమతి • నా గిరిజాత నీమాటదాటలే
నయ్యయు నమ్మయుం గలరు • ... నమ్మితి నెందినా
రయ్యెను లేదిక్కెవరు • ... సేవ్యదవ్వనా
యయ్య మనమ్మెవ యగ • జాహ్నవ్యా సజేసి ప్రోవవే,

(ప్రదక్షిణించి ప్రాంజలియై నమస్కరించి సాష్టాంగనమస్కారమాచరించి మరలును)

(భవాన్యాలయమునుండి మరలుచు)

రు:— సఖీ! కల్యాణీ! శ్రీకృష్ణుఁడు గానరాఁడయ్యెను? ఇంకఁ బ్రాణములు నిలువవలసినదేనా?

క:— లజ్జనొందకుము. మా ముందియుంట నీవాతని విలోకింప వలెను. శుభ భవాన్యాలయమున కనతిదూరములో నాతఁడు బలభద్ర పరివారసమేతుండై నిల్చియున్నవాఁడు ఆ జగన్మోహనునొక్క యరగడియలో నీవు చూడఁగలవు.

రు:— శ్రీకృష్ణుఁడాతఁడని నీవెట్లు నిర్ధారణ చేయఁగలవు.

క:— అలనాఁడు నీవు చేఁబూనిన చిత్రపటమునందే యాకారము చిత్రింపఁబడియున్నదో యదే యాకృతినదటఁజూచి శ్రీకృష్ణుఁడని సిద్ధాంతీకరింపఁగల్గితిని. మఱియు హలమును భుజముపైఁబూనిన హలాయుధుని సాహచర్యమున నాతనిఁగృష్ణునిగా నూహించితిని. అతఁడు భవాన్యాలయములో నీవు ప్రవేశించునంతవఱకు నిన్ను జూచుచునేయున్నవాఁడు.

రు:— యుద్ధసన్నద్ధుండైనట్లుండెనా? లేక ప్రసన్నుండైయుండెనా?

అ:— అమ్మా! మందహాసాలంకృతంబైన మోముకోమలారుణ్యమును వహించుచున్నది! సర్వాభరణ భూషితాంగుండై శిఖిపింఛధారియై నడుముఁగట్టి శివితోఁ నిల్చియున్నవాఁడు. ప్రసన్నుండనుటకుఁగాని యప్రసన్నుండనుటకుఁగాని వలనుపడదు. మహాత్ముల యంతఃకరణప్రవృత్తుల గ్రహింపనేరితిమము.

రు:— సఖీ! ఎట్లాతనిసంస్పర్శమును సహింతును? నేను సఖీవిహీననై యెట్లుపోవుదును? తలంచుకొనిన మేను పరవశమగుచున్నది. సఖియలారా! దయయుంచుఁడు.

అ:— అమ్మా! భటులు త్వరపెట్టుచున్నారు. కాన వేగరమ్ము.

(రుక్మిణి కేఁగంటి చూపుల రాజలోకము నాలోకించుచుఁ బోవుచుండును.)

(అరవిందచే సన్నసేసి)

అ:— అదెగోపీమనోహరుఁడు (చూపును.)

(రుక్మిణి భయకంపితగాత్రియై గడగడవణంకుచు కృష్ణునకభి విహ్వలముగాఁ బోవుచుండును. హఠాత్తుగా కృష్ణుఁడు రుక్మిణి నెత్తికొనును.) తెరపడును.)

(తెరలో)

శా॥ ఓ రాజాధమ! చైద్య! మాగధ! స్త్రమా • స్త్రీత్వశబ్దంబునన్
నీరామామణి రుక్మిణీసతిని నే • నిల్లాలిగాఁగొంటి మీ
సారంబెయ్యెడఁజూపి యోర్చి సమునీ • సాధ్వీమణిన్గాంచు తే
దా రాజత్వము వీడిపోయియని హా • స్త్రద్వంద్వమున్ [illegible]॥

సీ॥ అలమాగధునితోడ • యిలునిల్వఁజాలక
జలనిధాన్గకనేల • గోలిపినావు
బాలుఁడవని పేర్మి • లోన నే గూర్చు
[illegible] స్త్రీని • పంపినావు
లలనలతోఁగూడి • జలకేళిఁ దేలి
[redacted] • కలిపినావు
మేనమామయ [redacted] నె చక
కొండవాటి [illegible] • కూల్చినావు

తే॥ గీ॥ ఎటులఁగమే నీ రాక ము • మిడుదుకొ[illegible]
స్త్రీయమున నిజేక్ష[illegible] • చిన్ననాటి
నుండి [redacted] • గుండగీడ
పోతుమేని పెగెల్చెదఁ • బోరనిన్ను॥

(పద్యమును జదువుచు ధనుష్పాణియై జరాసంధాది రాజసహాయుఁడై శిశుపాలుఁడు ప్రవేశించి కృష్ణుని రాయాఘాతముల కోర్వఁజాలక పాఱిపోవును.)

(పిదప రుక్మి ధనుష్పాణియై ప్రవేశించి)

శా॥ నిలునిలుగోప! పోకమిదే • నే నురుమాడెదనిన్ను నాజిలో
వలగులహీనక్షత్రియుఁడ • వాసవవాడవపోలసిప్పుమా

చాలియుల వోరమ్మత్రి గాని • చెచ్చెరనేగదు పెద్దిరు డనీ
తలముకొలంచిచూడ వది • ధైర్యమెతెంత్రిమె గోపబాలకా॥

(అనుచు శరజాలములఁ గృష్ణుని పడేయును)

(కృష్ణుడాత్తతీవ్రబాణములు వేసి నొప్పించి మూర్ఛిల్లఁ జే
సి తాశీచే శికమ్మగొలుగ యత్నింపఁగా భక్తి తనూతని హస్తము
న బట్టుకొని)

౮౩ జ్ఞాననిధులు హసన్ముఖులు • సైగముఖిమ్ము నెఱుంగనేర ర
జ్ఞానియు బాలుఁడిట్లు హరి • చక్రిధరుఁగు రుషియైపుముపస్య నా
హారిణసమ్మానపోషణుని • భంగముఁజూపఁగఁ జాలశ్రీపతే
శ్రీనను వేడుకొందునిఁక • సైరణసేయవె భక్తవత్సలా॥

(శ్రీకృష్ణుఁడు శాంతించును)
(అంతట భీష్ముఁడు శాంతియుఁ బ్రవేశించి)

౮౪॥ శ్రీరమణీశతర నర • సీరుహనేత్ర సురేశవందితసం
నాలతాలపత్రి జన • సన్న[illegible]గాత శ్రీ
ధీమనో[illegible]వను • శేషతల్పశాయి నవమానసవాసనా
గిరధి నీదుభక్తుని వి • నీతునినన్ను ననుగ్రహింపవే॥

౮౫॥ పాహిసురూరు భక్తజన • పాహి కోపమునను హరింపవే
సాహసిమయ్యె దుర్జనల • సంగతిఁజేసి కుమారుపుత్రి నను
ద్వాహపిధిఁగ్రహించి మాపు • పంకజనాభ తరలింప జేయను
త్సాహము తోడ నావుడిక • సన్నుత రాగడవయ్యా రపరా॥

-కృ: పెద్దలగుమీరాదిబనదింత వేడుకొనుటలేల యెడరేకాదు మీరా రే

కార్యమును నెఱవేర్పుమనిన నా కార్యమును నెఱవేర్చి నా కృత
జ్ఞతను గనుపఱుప సిద్ధముగా నున్నాను.

కృ:— అయిన నిదా బావయ్యకు దీయ్యుము (అని చిఱునగవుతో ననును)

కృ:

ఉ॥ ఎన్నఁడుఁ బుట్టి సాహసపుఁ • గృత్యము సేయుట యెఱ్ఱనట్టి నే
నన్ని యకృత్రిమోక్తులయి • వాఙ్మయమునఁ బద్ధనాఁడనై
యెన్నఁడు నారి పొందఁ జన • కే నలినాక్షుఁడు నమ్మ వాఁడితో
మన్ననఁ బొందు నార్యబుధ • మానితుఁడనంను బావ! వింటివే॥

(అని కృష్ణుఁడు రుక్మిని కౌఁగిలించును రుక్మియు నంతోషానిద్రుఁడగును)

(పిదప సగౌరవముగ శ్రీకృష్ణుని రుక్మిణిని దోడ్కొని భీష్మ
కులందఱు నిష్క్రమింతురు,

—• రుక్మిణీ కల్యాణము •—

సత్రా:— (నిలువఁబడి) శ్రీకృష్ణా! మా జన్మము సార్థకమయ్యెను.
మేము ధన్యుల మైతిమి. మా గృహము పవిత్రమయ్యెను మా
కోర్కి సఫలముగఁ జేసి మముతరింపఁ జేసినందులకు మే మెంత
యుఁ గృతజ్ఞులము.

కృ:— మామా! ఇంక నెయ్యదియైన విూరుఁ గోరవలసియున్న గో
రుకొనుఁడు. దానిని నెఱవేర్చి మీ దయకుఁ బాత్రుఁడన
య్యెదను.

భీ:— కోరఁదగిన దింకేమున్నది. అయిన నిట్లుగునట్లనుగ్రహింపుము.

తే॥ గీ॥ అల్లునారాయణుఁగఁ జేసి • దవని నిట్లు
శాశ్వతంబుగ నేలుచు • సర్వసంపద
రాశి నోముచుఁ బుత్రపౌ • త్రాభివృద్ధిఁ
సుఖముఁ దాఁ గుర లంపరై • వెలయుఁగాక॥

మఱియు—

సీ॥ కాశ్యపస్తపూర్ణా పత్రి ◆ కాళ సత్పుత్రుండను,
కౌండిన్య గోత్రోద్భవ ◆ ప్రుండనైన
దూసివదన్వయ ◆ దుగ్ధాబ్ధిచంద్రుని
రామమూర్త్యాఖ్యుని ◆ గ్రంథకర్త
నాయురారోగ్య భా ◆ గ్యాదులొసంగుచుఁ
గృపతోడఁ బ్రోవుమా ◆ కృష్ణ! యీశ!
ఆచంద్రతారార్క ◆ మావనిఁ గీర్తిగా
జెల్లుత జాడ్యభూ ◆ వల్లభుండు

తే॥ గీ॥ నిలనిగాఢాయుండయి ◆ యేలుగాక
యెల్లజనులకు శుభములం ◆ బిల్లుఁగాక
యిలసకల సస్యపూర్ణమై ◆ వెలయుఁగాక
సకలసుఖముల నొందుత ◆ సభ్యులెల్ల॥

కృ:—అట్లయవశ్యమగుఁగాక.

(అందఱును నిష్క్రమింతురు)

మంగళం మహత్

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

పంచమాంకము సమాప్తము.

సమాప్తోయం గ్రంథః

